తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
8 ఫిబ్రవరి 2026
పేజీలు : 08



# గండర గండడు.. గంపెడాశలు



- అక్కడా నేనే.. ఇక్కడా నేనే..
- బెడిసి కొట్టనున్న డబుల్ రాజకీయం
- నియంత పోకడలకు చెక్ పెట్టనున్న ఓటర్లు
- ఆమె వార్డులో ఇప్పటినుండే ఆయన పెత్తనం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): ఆయన బీఆర్ఎస్ పార్టీలో ఓ ముఖ్యనేత, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గా పని చేశారు.. తెర వెనుక అనేక వ్యాపారాలు ఉండగా, ఆ అక్రమ వ్యాపారాలు సక్రమంగా నడవాలంటే రాజకీయంగా ఒక్కసారిగా ఎదగాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్టున్నాడు.. దీనిలో భాగంగా గత అధికారపార్టీ బీఆర్ఎస్ లో చేరి, అదృష్టం కలిసి వచ్చి మున్సిపల్ వైస్ చైర్మన్ గా పని చేశాడు.. అంచెలంచెలుగా ఎదిగి చక్రం తిప్పాలని అనుకున్నాడో.. ఏమో గానీ ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో తన సొంత వార్డులో రిజర్వేషన్ కలిసి రాకున్నా, స్థానికేతర వార్డుల్లో బీఆర్ఎస్ నుండి రెండు బీ ఫామ్ లు దక్కించుకుని తన నియంతృత్వ పోకడలను ఎత్తి చూపాడు.. వార్డు కాని వార్డుల్లో బీఆర్ఎస్ తరుపున భార్య భర్తలు ఇరువురు కౌన్సిలర్ బరిలో నిల్చున్నారు.. అయితే తన సతీమణి పోటీ చేస్తున్న వార్డులో ఇప్పటి నుండే ఆమెకు బదులు ఆయన పెత్తనం చెలాయిస్తున్నాడని ఆరోపణలు వినవస్తున్నాయి.. రెండు వార్డుల్లో తిరుగుతూ అక్కడా నేనే.. ఇక్కడా నేనే.. అంటూ పెత్తనం చెలాయించడం మొదలు పెట్టాడు.. దీనితో పాటు, అడ్డదారుల్లో ఓటర్లను మభ్యపెట్టి గెలుపొందాలని గట్టిగానే ఆశలు పెట్టుకున్నట్టున్నాడు ఆ చోటా గండర గండడు..**

**అక్రమ దందాల నుండి రాజకీయాలు వైపు..**

అక్రమ దందాల నుండి రాజకీయాల వైపు అడుగులు వేస్తూ పెత్తనం చెలాయిస్తున్న ఆ నేతకు ఓటర్లు చుక్కలు చూపించేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. పారిశ్రామిక ప్రాంతాలు ఎదుగుతున్న భూపాలపల్లిలో పెట్రోల్ బంకులు, ఇసుక లారీలు, బొగ్గు లారీలతో పాటు ప్రైవేటు కార్పోరేటర్ స్కూళ్లకు అధినేతగా చెప్పుకుంటున్న ఆ నేత తన ఆర్థిక బలంతో దేనినైనా సొంతం చేసుకోవచ్చని అత్యాశతో రాజకీయాల్లో అడ్డదారులు తొక్కుతున్నాడు. అడ్డదారుల్లో పదవులు చేజిక్కించుకుని, పెత్తనం చెలాయించి, తన అక్రమ వ్యాపారాలను రెట్టింపు చేసుకోవాలనే గంపెడాశతో తహతహ లాడుతూ ఇతర వార్డుల్లో ఇప్పటినుండే నియంతలా వ్యవహరిస్తున్నాడు.

తాను చేస్తున్న అక్రమ దందాలకు రాజకీయ పదవులు గొడుగులా నీడ పడుతాయని ఆశించి పదవులపై ఆశలు పెంచుకున్నాడు తన సొంత వార్డు అయిన 27వ వార్డు ఎస్సీ మహిళకురిజర్వ్ అయింది. ఆయనకు సొంత వార్డులో రిజర్వేషన్ అనుకూలంగా లేకపోయింది. దీంతో పార్టీ అండదండలతో రిజర్వేషన్ అనుకూలంగా ఉన్న ఇతర వార్డుల్లో భార్యాభర్తలు ఇద్దరు పోటీ చేస్తున్నారు. భార్యభర్తల్లో ఒకరు 10వ వార్డు నుండి, మరొకరు 29వ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేయడం పట్ల తీవ్రంగా విమర్శలు వెలువడుతున్నాయి. మిగితా వార్డుల్లో అనేక మందికి రిజర్వేషన్లు కలిసి రాలేదు. అయితే ఎవరికీ ఇలాంటి అవకాశం ఇవ్వలేదు గాని, ఈయనకే రెండు చోట్ల అవకాశం ఎలా ఇచ్చారనే ప్రశ్నలు సొంత పార్టీలోనే తలెత్తుతున్నాయి. ఒకే ఇంట్లో ఇద్దరికీ, వేర్వేరు వార్డుల్లో అవకాశం ఇవ్వడం పట్ల కొందరు నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఒక్కటి దక్కడమే గొప్ప అంటే, రెండు చోట్ల పోటీ చేయడం కత్తిమీద సాము లాంటిదే.. ఇందులో భాగంగా రెండు చోట్ల ఆ గండర గండడు ఇప్పటి నుండే పెత్తనం చెలాయిం చడం, మొదటికే మోసం జరిగే అవకాశాలు కనిపి స్తున్నాయి. అయితే తన ఆర్థికబలంతో ఓటర్లను మభ్య పెట్టి పదవులు చేజిక్కించుకోవాలని చూస్తున్న ఆ డబుల్ రాజకీయాల గండర గండడు కు చెక్ పెట్టేందుకు కొంతమంది యువకులు సిద్ధమవుతున్నట్లు విశ్వాస నీయ వర్గాలద్వారా తెలిసింది.. ఇలాంటి పరిస్థితిలో కొద్ది రోజుల్లో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎలాం టి పరిస్థితులు ఎదురుకానున్నాయో వేచి చూడాలి మరి.

### తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే

## కాంగ్రెస్ కౌన్సిలర్లని గెలిపించాలి

- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తొర్రూరు, ఫిబ్రవరి 7 (జనం సాక్షి):** తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ , అమ్మపురం రోడ్డు సర్కిల్ లో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ భారీ కార్నర్ మీటింగ్‌లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యంగా గృహ నిర్మాణ శాఖ ద్వారా పేదలు, నిరుపేదలకు ఇంటి కలను సాకారం చేసేలా పలు పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత పాలనలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఇప్పటికే చర్యలు చేపట్టామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలతో నేరుగా అనుసంధానం కలిగి పనిచేసే పార్టీ అని అన్నారు. కార్నర్ మీటింగ్స్, ఇంటింటి ప్రచారాల ద్వారా ప్రజల సమస్యలను మిగతా 10లో..

## రేగులగూడెం బడి...సమస్యల ఒడి!

- తాగునీటి సమస్యతో తీవ్ర ఇక్కట్లు
- అభివృద్ధికి నోచుకోని రేగులగూడెం పాఠశాల



**మంగపేట ఫిబ్రవరి 07(జనంసాక్షి) :** మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధికి నోచుకోకుండా అటవీ ప్రాంతంలో కొత్తూరు మోట్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గొత్తే కోయగూడెం రేగులగూడెం గ్రామం. ఈ గ్రామానికి వెళ్లాలంటే కమలాపురం గ్రామం నుండి అటవీ మార్గం గుండా సుమారు 5 కిలోమీటర్లు రోడ్డు మార్గం లేని అడవి మార్గాల ద్వారా ప్రయాణాన్ని కొనసాగించి ఆ గ్రామానికి చేరుకోవాలి. ఆ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉంది ఆ పాఠశాలలో సుమారు 35 మంది విద్యార్థులు ఉండగా పాఠశాలలో 2 ఉపాధ్యాయులు ఉన్నారు. ఆ పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతుల వరకు విద్యార్థులు విద్యాను అభ్యసించడం జరుగుతుంది. కానీ పాఠశాలలో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పాఠశాలలో ముఖ్యంగా విద్యార్థులకు నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇంటి దగ్గర నుండి త్రాగునీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది అని అలాగే పాఠశాలలో నీటి సౌకర్యం లేక మూత్రశాలలు, మరుగుదొడ్లు పూర్తిగా నిరుపయోగంగా మారిపోయాయి. పాఠశాలలో నీటి సౌకర్యం లేక విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని పెట్టే నిర్వాహకులు తమ ఇండ్ల నుండే భోజనాలను సిద్ధం చేసి పాఠశాలకు తీసుకువచ్చి విద్యార్థులకు పెట్టడం జరుగుతుంది అని ఈ విషయంపై సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపి త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సెంటర్ పరిశీలన

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ ప్రతినిధి,ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** కౌంటింగ్ హాల్స్ ఏర్పాట్లు, టేబుల్స్ అమరిక, కౌంటింగ్ సిబ్బంది ఏర్పాట్లు, భద్రతా చర్యలు, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రవేశనిష్క్రమణ మార్గా లు, త్రాగునీరుశౌచాలయ సదుపాయాలు, విద్యుత్ సరఫరా ఇతర మౌలిక వసతు లపై అద నపు కలెక్టర్ సమగ్రంగా సమీ క్షించారు. కౌంటింగ్ ప్రక్రియ పారద ర్శకంగా, చట్టబద్ధంగా ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.....కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికలలో అత్యంత కీలక దశ అని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, పూర్తి పారదర్శ కతతో సమయపాలనతో కౌంటింగ్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీఓ ఘనపూర్ స్టేషన్, మున్సిపల్ కమిషనర్, ఘనపూర్ స్టేషన్, తహసీల్దార్, మాస్టర్ ట్రైనర్లు మ సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి) :** మున్సిపాలిటీ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ పోలింగ్ ఇన్చార్జ్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని 49 వార్డుల్లోని 216 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు, సిబ్బందికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 62 ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ కోసం వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లతో కూడిన ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు వంటి కనీస సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. పోలింగ్ సజావుగా సాగేందుకు మొత్తం 2,154 మంది సిబ్బందిని నియమించినట్లు, ప్రతి కేంద్రం వద్ద ముగ్గురు పారిశుధ్య కార్మికులు, ఎలక్ట్రీషియన్ అందుబాటులో ఉంటారని తెలిపారు. దివ్యాంగుల సౌకర్యార్థం ప్రతి కేంద్రంలో ర్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు, వృద్ధులు, దివ్యాంగుల కోసం 145 వీల్ చైర్లు, 125 ఆటోలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ ఏర్పాట్లను మున్సిపల్ ఇంజనీర్లు, శానిటేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, నోడల్ అధికారి మనోహర్, మున్సిపల్ కమిషనర్ రాజు, మున్సిపల్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

# డిసిపి భాస్కర్



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 07(జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఈ నెల 11వ తేదీన జరిగే ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ హాల్, పోలింగ్ బాక్స్ లు భద్రపరచు కేంద్రాలను ఏసిపి రవికుమార్ తో కలిసి శనివారం పరిశీలించారు. భద్రత కేంద్రం చుట్టూ కంచె ఏర్పాటు చేసి పటిష్టమైన బందోబస్తు కల్పించాలని పోలీస్ యంత్రాంగానికి సూచించారు. ఎన్నికల కోడ్ ను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఆయన వెంట మందమర్రి సిఐ పర్స రమేష్, పట్టణ ఎస్సై జాడి శ్రీధర్, పోలీస్, మున్సిపల్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పరకాలను అభివృద్ధి చేసుకుందాం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, ఫిబ్రవరి 7 (జనం సాక్షి):** అధికార కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ అన్ని వార్డులను అభివృ ద్ధి చేసే బాధ్యత నాదేనని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీది అని అన్నారు. పట్టణాన్ని ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో సిసి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు మరిన్ని వసతులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఓట్ల కోసం వచ్చే టిఆర్ఎస్, బిజెపి నాయకుల మాటలను నమ్మవద్దని, అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. పరకాల పట్టణానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, నూతన డిగ్రీ కాలేజ్, ప్రభుత్వ ఆస్పత్రి, పరకాల మహిళా డైరీ, దామెర చెరువు అభివృద్ధి, తదితర పనులను చేపట్టామన్నారు. అర్హులైన ప్రతి ఒలక్కరికి ఇందిరమ్మ ఇళు ్ల ఇస్తామని,పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.


# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధికి వేసినట్లే

### బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే ఆగం అవుతాం

### స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 07 ( జనం సాక్షి ) : కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే అభివృద్ధికి వేసినట్లేనని, బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే ఆగం అవుతామని, ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంతో సాధ్యమని, ప్రభుత్వ సహకారం లేకుండా ఏ ఒక్క పని చేయలేమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘన పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16,17,18 వార్డు లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుతెలుపుతూ ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లా డుతూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధికి వేసి నట్లేనని అన్నారు. మీఆశీర్వాదంతోనే 30ఏళ్లుగా రాజకీయాలలో ఉంటున్నానని వెల్లడించారు. రెండేళ్ల క్రితం నన్ను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే ఘన పూర్ ను మున్సిపాలిటీ చేస్తానని హామీ ఇచ్చాన ని, ఇచ్చిన మాట ప్రకారం జనవరి 2025 లో మున్సిపాలిటీ చేసానని అన్నారు. అయితే ఘన పూర్ మున్సిపాలిటీలో చాలా సమస్యలు ఉన్నా యని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్ళగానే 50 కోట్ల రూపాయలు మం జూరుచేశారని తెలిపా రు. ఇప్పటికే 25కోట్లతో సిసి రోడ్లు, డ్రానేజీలు, వరద కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకు న్నామని, ఇంకా మున్సిపల్ కార్యాలయం, టౌన్ హాల్, లైబ్రరీ, ఇంటిగ్రెటెడ్ మార్కెట్ వంటి పనులు ప్రార





ంభించుకోవాల్సి ఉందనివెల్లడించారు. కాంగ్రె స్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరో50కోట్లు తీసు కువస్తానని తెలిపారు. 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి ఎక్కడా ఉన్నాడో, ఎం చేశాడో తెలియ దు కానీ సోయి లేకుండా తాగి ఊగుతూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతాడని ఏద్దేవాచేశారు. అధికా రంలో ఉన్నన్ని రోజులు ప్రజలనుకానీ, కాలనీలను కానీ అభివృద్ధిని ఏనాడూ పట్టించుకోలేదని ఆరో పించారు. అలాంటి వారిని నమ్మి బిఆర్ఎస్ పార్టీ కి ఓటు వేస్తే ఆగం అవుతామని పేర్కొన్నారు. 16,17,18 వార్డులలో సరైన సిసి రోడ్లు లేవు, డ్రైనేజిలు లేవని అన్నారు. ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనుగెలిపిస్తే వార్డుకు 2కోట్ల రూపాయలతో సిసి రోడ్లు,డ్రైనేజిలు, వరద కాలు వలు నిర్మాణం చేసి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు కు 40ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని అన్నారు. ప్రభుత్వ సహకారం లేకుండా, ఎంపీ, ఎమ్మెల్యే లేకుండా ఒక్క రూపా యి కూడా తేలేరని తెలిపారు. ప్రభుత్వంలో లేని వారికీ, అభివృద్ధి చేయలేని వారికీ ఓటు వేస్తే నష్టపోతామని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో చిల్పూర్ దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జూలు కుంట్ల శిరీష్ రెడ్డి,గడ్డమీధీ సురేష్,మాజీజెడ్పిటిసి స్వామినాయక్,కొలిపాక సతీష్,పొన్న శ్రీనివాస్, పొన్నం నాగరాజు, మల్కా పూర్ సర్పంచ్ మల్లారె డ్డి, నరసింహారెడ్డి,ఇసురం రాజు,ఐలపాక మనోజ్ కుమార్,మూడు వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, అంగడి రజిత కృష్ణ, పొన్నం స్వరూప రాజయ్య, పొన్న రవి నియోజకవర్గనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ఆయావార్డుల అభ్యర్థు లు,ఇంచార్జ్ లు,పరిశీలకులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా అక్రిడిటేషన్ కమిటీ

### చైర్మన్,కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో,ఫిబ్రవరి7(జనం సాక్షి)** జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్,జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార,పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్తో కూడిన వెబ్సైట్ను ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. 2026--28 సంవత్సరాలకు గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని,అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయబడతాయని పేర్కొన్నారు. మీడియా యాజమాన్యాలు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఆ జాబితాలో ఉన్న అభ్యర్థులు https: //ipr. telangana.gov.in వెబ్సైట్ ద్వారా ఈ నెల 9వ తేదీ నుండి ఆన్లైన్ దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

# సేంద్రియ పద్ధతిలో పంటలు పండించాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాజు
- రైతు చట్టాలు, సంక్షేమంపై అవగాహన సదస్సు




**చిట్యాల, ఫిబ్రవరి 07 (జనంసాక్షి):** సేంద్రియ పద్ధతిలో వ్యవసాయాన్ని కొనసాగించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఏ నాగరాజు సూచించారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు చట్టాలు, సంక్షేమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. రైతు దుక్కులు దున్నడం మొదలు పంట చేతికి వచ్చేవరకు ఎన్నో బాధలు అనుభవిస్తున్నారని తెలిపారు. పంటకు పెట్టుబడి పెట్టి దిగుబడి రాకపోవడం పంట బీమా ఇన్సూరెన్స్ సకాలంలో అందడం లేదన్నారు. గ్రామాల్లో అగ్రి కల్చర్ ఆఫీసర్లు పంటలపై అవగాహన కల్పించడం లేదని స్పష్టం చేశారు. యూరియా బస్తాలకు పురుగుల మందులు అంటగట్టి అమ్ముతున్నారని, షాపులలో స్టాక్ బోర్డ్స్ ధరల పట్టిక పెట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంటలను తేమ పేరుతో మిల్లర్లు దోచుకుంటున్నారని పలు సమస్యలను వివరించి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అన్నారు. చట్టపరమైన రైతు సమస్యలు ఏమున్నా కూడా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. ఎరువుల విత్తన షాపుల పర్యవేక్షణ కోసం ఏఓకి పలు సూచనలు చేసి 15 రోజులలో వివరణ అందజేయాలని ప్రతి షాపులో తనిఖీలు నిర్వహించి స్టాక్ బోర్డ్స్ ధరల పట్టిక పెట్టే విధంగా చర్యలు తీసుకో వాలని అన్నారు. రైతులు అధైర్యం చెందకుండా సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయాన్ని ముందుకు తీసుకురావాలన్నారు. వ్యవసాయంపై న్యాయ సలహాల కోసం పారా లీగల్ వాలంటీర్‌ను సంప్రదించాలని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ లీడర్ బొట్ల సుధాకర్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి శ్రావణ్ రావు చీఫ్ లీగల్ ఎయిట్ డిఫెన్స్ కౌన్సిల్ పి శ్రీనివాస్ స్పెషల్ పీపీ నిమ్మల విష్ణువర్ధన్ చిట్యాల గ్రామ సర్పంచ్ గౌతం లక్ష్మి అంతయ్య న్యాయవాదులు మంగళపల్లి రాజ్‌కుమార్ కొత్తూరు మహేందర్ రెడ్డి పారా లీగల్ వాలంటరీ ఆరెపల్లి తిరుపతి రైతులు, సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



**చిట్యాల, ఫిబ్రవరి 07(జనంసాక్షి):** మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగంధర్ ఆధ్వర్యంలో రమాబాయి 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య పాల్గొని రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవైఎస్ మండల మాజీ అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్ ,ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, శనిగరపు మొగిలి, గురుకుంట్ల కిరణ్,మైదం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకప్ నియోజకవర్గ స్థాయిలో కాసిపేట గురుకుల బాలుర ప్రతిభ



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 7, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో కాసిపేట గురుకుల పాఠశాల బాలురు ప్రతిభచాటారు. బెల్లంపల్లి మైదానం వేదికగా నిర్వహించిన సీఎంకప్ ను శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. ఈ పోటీలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కాసిపేట క్రీడాకారులు పాల్గొని అత్యధిక పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ పూటూరి సంతోష్ కుమార్ తెలిపారు. ఈపోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు 7 బంగారు పతకాలు, 1 రజత పతకం, 2 కాంస్య పతకాలు సాధించి ప్రతిభ చాటారని అన్నారు. పి లక్ష్మణ్ 60 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 60 మీటర్ హర్డిల్ లో బంగారు పతకం. బి రాకేష్ 60 మీటర్ పరుగు పందెంలో రజత పతకం, 80మీ హర్డిల్ లో బంగారు పతకం. ఏ మధు లాంగ్ జంప్ కాంస్య పతకం. బి మీనాక్షన్ ట్రయత్లాన్ కాంస్య పతకం. కే సంకేత్ జావెలిన్ త్రో బంగారు పతకం, 100మీ పరుగు పందెంలో బంగారు పతకం. పి స్వామి డిస్కస్ త్రో బంగారు పతకం. ఎం చరణ్, టి ప్రదీప్ క్యారెమ్స్ డబుల్స్ లో రెండవ స్థానం సాధించారని వివరించారు. పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ పూటూరి సంతోష్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులు అన్ని క్రీడల్లో అత్యధిక పథకాలు సాధించడం ఆనందంగా ఉందని అన్నారు. పిటి, పిడిలు చక్కని శిక్షణ అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిడి హరీష్ , పిఈటి రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్ల పంపిణీ



**చిట్యాల, ఫిబ్రవరి 07(జనంసాక్షి):** రమాబాయి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు ఏబి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఈఓ కొడెపాక రఘుపతి చేతుల మీదుగా ఆల్ ఇన్ వన్ గైడ్లు పంపిణీ చేశారు. ఈ మేరకు శనివారం హనుమకొండ లోని లావణ్య హాస్పిటల్ డాక్టర్ అరుంధతి నవీన్ సహకారంతో అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పదవ తరగతిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ శ్రీరామ్ రఘుపతి, బుర్ర సదయ్య,చిట్యాల ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ మిట్టపల్లి మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్, వాసాల రాకేష్ వంశీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇస్రో సందర్శనకు జూకల్ విద్యార్థుల ఎంపిక



**చిట్యాల, ఫిబ్రవరి 07(జనంసాక్షి):** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పిహెచ్ఎస్), జూకల్‌లో విద్యనభ్యసిస్తున్న 50 మంది విద్యార్థిని,విద్యార్థులకు ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధన సంస్థ) సందర్శనకు అనుమతి లభించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ నెల 26వ తేదీన ఇస్రోను సందర్శించి, రాకెట్లను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం పొందడమే కాకుండా, ఇస్రో శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా మాట్లాడే అరుదైన అవకాశం లభించింది.కాగా శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులను అభినందించారు. ఇస్రోను సందర్శించడం విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. కృష్ణ, ఉపాధ్యాయ బృందాన్ని, అలాగే విద్యార్థిని--విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే జిల్లాలో అవకాశం ఉన్న మరిన్ని పాఠశాలల విద్యార్థులు కూడా ఇస్రోను సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ విజయపాల్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి శ్రీ బి. స్వామి, జి సి డి ఓ శైలజ, ప్లానింగ్ ఆఫీసర్ రాజగోపాల్, ఉపాధ్యాయులు నాగవల్లి రూపశ్రీ, మారం స్వరూప, గాజర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 20వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**స్వతంత్ర అభ్యర్థి నడిగోట తిరుపతి**

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 07(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ 20వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆ వార్డు స్వతంత్ర అభ్యర్థి నడిగోట తిరుపతి అన్నారు. ఎన్నికల్లో భాగంగా 20వ వార్డులో శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో గత పాలకులు చేసిన అభివృద్ధి ఏమి లేదని, ఈ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే మున్సిపాలిటీలోనే 20వ వార్డును అగ్రగామిగా నిలుపుతానని హామీ ఇచ్చారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిగిలోకి నిలిచానని, వార్డు ప్రజలు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని కోరారు. ప్రచారంలో రజక సంఘం సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## రాచాపూర్ ఆలయానికి ఉచిత బోర్ పాయింట్



**లక్ష్మణ చందా, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** రాచాపూర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి లక్ష్మీ ప్రియ బోర్ వెల్స్ ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా బోర్ పాయింట్ ఏర్పాటు చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో రూ.32,500 విలువైన 120 ఫీట్ల బోర్‌ను కేసింగ్‌తో సహా వేయించారు. ఈ సందర్భంగా ప్రీతం రెడ్డిని కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.

## కోయగూడ అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్ పోరిక సరిత

**ఏటూరునాగారం ఫిబ్రవరి 07(జనంసాక్షి):** మండలం లో కోయగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని పస్రాపూర్ గ్రామం లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్ పోరిక సరిత తనిఖీ చేసి బాలింత లకు, పిల్లలకు, గర్భిణీ స్త్రీ లకు పౌష్టిక ఆహారం ఇవ్వాలని అంగన్వాడీ టీచర్ లలిత కు తెలియచేశారు. అంగన్వాడీ లో టాయిలెట్ సమస్య, మంచి నీటి సమస్య, విద్యుత్ సమస్య ఉన్నదని అంగన్వాడీ టీచర్ సర్పంచ్ దృష్టికి తీసుకు రాగ, ఈ సమస్య ను కలెక్టర్, ఐటీడీఏ పిఓ, సీడీపీఓ దృష్టికి తీసుకోని వెళ్లి పరిష్కారం చేస్తానని తెలిపారు.



# విద్యుత్ అధికారుల ప్రజా బాట




**నడికూడ, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికుడ మండలం ముస్త్యా లపల్లి గ్రామంలో కరెంటు సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా కరెంటు సమస్యలు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వల్ల ప్రమాదాలు జరగకుండా నివారించడానికి అవసరమైన చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ రాహుల్, లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, జెఎల్ఎం అవినాష్, గ్రామపంచాయతీ సిబ్బంది సురేష్, చంద్రమౌళి పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

నివాళులు అర్పించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న పరామర్శించారు. మండలంలోని పత్తి నాయక్ తండ గ్రామపంచాయతి బురుకుంట తండాలో ధరావత్ రాములు తల్లి ధరావతి హిరమ్మ అనారోగ్యంతో మరణించింది. ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి బానోతు పత్తి నాయక్, బిఆర్ఎస్ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపీటీసీ కదారి సునీతసాయిలు, మండల నాయకులు ఎర్ర మల్లారెడ్డి, కడుదూరి సంపత్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు మురహరి రంజిత్, గోవింద్ సంపత్, పాల్గొన్నారు.

# పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

## డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి

**పరకాల, ఫిబ్రవరి 7(జనంసాక్షి):** పరకాల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, పరకాల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయాలని డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 18వ వార్డు అభ్యర్థి పంచగిరి జయమ్మ, 19వ వార్డు అభ్యర్థి కొయ్యడ శ్రీనివాస్ గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. పేదల కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని, పరకాల మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేదుకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కొయ్యడ శ్రీనివాస్, పంచగిరి జయమ్మ లు వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే వ్యక్తులు అని వారికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మందమర్రి టోల్ గేట్ వద్ద ఉద్యోగుల ఆందోళన



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 07(జనంసాక్షి):** గత మూడు నెలలుగా జీతాలు చెల్లించకుండా టోల్ యాజమాన్యం అన్యాయం చేస్తోందని ఆరోపిస్తూ మందమర్రి టోల్ గేట్ ఉద్యోగులు శనివారం ఆందోళనకు దిగారు. బకాయి వేతనాలు వెంటనే చెల్లించి, తొలగింపు ప్రకటనను రద్దు చేసి విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మందమర్రి టోల్ గేట్ వద్ద పనిచేస్తున్న ఉద్యోగులకు గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విధుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేయడం తీవ్ర అన్యాయమని తెలిపారు. తమతో పని చేయించుకుని జీతాలు ఇవ్వకుండా తప్పించుకోవడమే కాకుండా, బయట వ్యక్తులతో టోల్ గేట్ పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఇది కార్మిక చట్టాలకు విరుద్ధమని, దీనివల్ల తమ జీవనాధారం దెబ్బతింటోందని వాపోయారు. యాజమాన్యం స్పందించకపోవడంతో నిరసనకు దిగిన ఉద్యోగులు టోల్ గేట్ పనులను, వాటర్ ట్యాకర్లను అడ్డుకున్నారు. బకాయి వేతనాలు చెల్లించి, తొలగింపు ప్రకటనను రద్దు చేసి విధుల్లోకి తీసుకునే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకుని యాజమాన్యంపై చర్యలు తీసుకుని, ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు కోరారు.

# అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం



**కాళేశ్వరం , ఫిబ్రవరి 08, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం ద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుచరిత, శ్రీకళ, హెచ్ఈవో నాగరాజు, ఏఎన్ఎం విజయ,ఆశ వర్కర్ స్వరూప, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

# పాత నక్ష గొలుసు రహదారి హద్దులు వేయడం

**కాళేశ్వరం , ఫిబ్రవరి 08, (జనంసాక్షి):** సరస్వతీ అంత్య పుష్కరాల అభివృద్ధి పనుల నిమిత్తం శుక్రవారం కాళేశ్వరం సందర్శించిన దేవదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ ఆదేశానుసారం భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం కన్నెపల్లి బ్రిడ్జి రోడ్డు నుంచి కాళేశ్వరం మధునపోచమ్మ చెట్టు సమీపం నుండి ఎయిర్టెల్ టవర్ వరకు ఉన్నటువంటి పాత నక్ష గొలుసు రహదారిని రెవెన్యూ శాఖ ద్వారా సర్వే చేసి ఫార్మేషన్ రోడ్డు వేయుట కొరకు హద్దులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ , మహదేవ్ పూర్ సిఐ వెంకటేశ్వర్లు ,కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి ,పంచాయతీరాజ్ డిఇ సాయిలు, ఏఈ సతీష్ ,మహదేవ్ పూర్ డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ మరియు కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి , ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ , వీపీవో శ్యామ్, రైతులు పాల్గొన్నారు.



# రాపల్లి కోటలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ



**మహాదేవపూర్ ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** రాపల్లికోట గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారంరోజున గ్రామసర్పంచ్ కల్లగట్టయ్య అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని పలు సమస్యలపై ఉప సర్పంచ్ వార్డు సభ్యుల సమక్షంలో సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా గ్రామములు విద్యుత్ స్తంభాలు లేనిచోట కొత్త స్తంభాలు ఏర్పాటు చేయుటకుగాను. అదేవిధంగా వీధి దీపాలు అమర్చుట గురించి చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రాపల్లికోట ఊరచెరువులో కాళేశ్వరం జల్లాలతో నింపాలని మహిళాసంఘభవనము నిర్మాణంకొరకు స్థలంగురించి గ్రామ సభలు చర్చించి తీర్మానించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ మహేష్. గ్రామ పంచాయతీకార్యదర్శి ప్రసాద్. వార్డ్ సభ్యులు రాజాబాబు దేవక్క శ్రీశైలం. బాలకృష్ణ. రాజు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భయం వీడితే జయం మీదే

- ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలి
- తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, శ్రీలత



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 07 (జనంసాక్షి):** రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలి అని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోగు అశోక్ మరియు డాక్టర్ శ్రీలత తెలిపారు. వరంగల్ నగరంలోని నరేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గుడిబడి)లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోటివేషనల్ కౌన్సిలింగ్ సెషన్ ను నిర్వహించారు. దీనిలో భాగంగా తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోగు అశోక్ , డాక్టర్ శ్రీలతలు పాల్గొని విద్యార్థులకు పలు అంశా లపై సలహాలు సూచనలు ఇచ్చి విద్యార్థులను ఉత్తేజితులను చేశారు. పరీక్షలు అంటే భయం ఉండకూడదు అని సమయాన్ని సరిగా వినియోగిం చుకోవాల ని ఒక లక్ష్యంతో పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలి అని ఈ సమ యంలో ప్రతి విద్యార్థి ఆశావాహ దృక్పథంతో ఉండాలి అని నెగెటివ్ ఆలో చనలకు దూరంగా ఉండాలి అని చెప్పారు. పరీక్షల ప్రిపరేషన్లు సమయ పాలన చాలా ముఖ్యమని ఈ సమయంలో జంక్ ఫుడ్ ఆయిల్ ఫుడ్ లాంటి వాటికి దూరంగా ఉండి సులభంగా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసుకో వాలని చదువులో విరామాలు పాటించాలని అనేక అంశాలపై విద్యార్థులకు సూచన లు ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకటే శ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి కౌన్సిలింగ్ సెషన్స్ నిర్వహించడం వలన విద్యార్థులలో భయంపోయి పరీక్షలను ఉత్తేజంగా అవకాశం ఉందని చెప్పారు.

# కొడవటూరు సర్పంచ్ నీల కవితను అభినందించిన ఎమ్మెల్యే పల్లా



**బచ్చన్నపేట జనవరి 7 (జనంసాక్షి):** జనగామ నియోజకవర్గ స్థాయిలో సీఎం కప్పు మహిళ విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానం అదేవిధంగా షాట్ పుట్ లో మూడవ స్థానం పొందిన కొడవటూరు సర్పంచ్ నీల కవితను స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అభినందించారు. వచ్చే శివరాత్రి మహోత్సవాలకు పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆహ్వానించడం జరిగిందని సర్పంచ్ నీల కవిత మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గంగం సతీష్ రెడ్డి. ఆలయ ఈవో వంశీ. మాజీ ఎంపిటిసి నీల మురళి. ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్, ఫిబ్రవరి7 (జనంసాక్షి):** ప్రభుత్వ మాతా,శిశు ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.శనివారం పట్టణంలోని మాతా,శిశు ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్ వార్డులు,ఆపరేషన్ థియేటర్, రక్త పరీక్షల గది,స్కానింగ్ కేంద్రం,టీకాల గది,చిన్నారులకు పాలిచ్చే గది,మందుల గది,మరుగుదొడ్లు తదితర విభాగాలను పరిశీలించారు.పలు రిజిస్టర్లను తనిఖీ చేసి,అన్ని విభాగాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అవసరమైన టీకాలు,మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నపిల్లల వైద్య విభాగాన్ని పరిశీలించి,నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు.ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.చికిత్సల కోసం వచ్చిన మహిళలతో మాట్లాడిన కలెక్టర్, ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందుతుందని భరోసా కల్పించారు. పార్కింగ్ సమస్యలు లేకుండా చూడాలని, భద్రతా బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్ఎంవో రమేష్, విభాగాధిపతి సరోజ,కార్యక్రమ అధికారి సౌమ్య,డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి,తహసిల్దార్ రాజు, వైద్యులు,ఇతర అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## పన్నులు చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కండి

### భూక్య సుమలత పసర పంచాయతీ సర్పంచ్



**గోవిందరావుపేట (జనంసాక్షి):** 2025-26 సంవత్సరానికి గాను పెండింగ్ లో ఉన్న ఇంటి పన్నులు పూర్తిస్థాయిలో చెల్లించి గ్రామ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని సర్పంచ్ భూక్య సుమలత పంచాయితీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ సుమలత మీడియాతో మాట్లాడా రు. మన గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగంగా మనం మన ఇంటి టాక్స్ సకాలంలో కట్టుకోవడం అలాగే మన గ్రామాభివృద్ధిని చేసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధిత ఇంటి పన్ను చాలా మొత్తంలో ఇంకా బకాయిలుగానే మిగిలి ఉన్నాయి కావున మీ ఇంటి పన్ను సకాలంలో చెల్లించగలరు . మీ మీ ఇంటి దగ్గరికి గ్రామపంచాయతీ సిబ్బంది రావడం జరుగుతుంది. ఇంటి పన్ను వసూలు చేసేవారు మీ మీ ఇంటి దగ్గరికి వచ్చినప్పుడు మీరు అందుబాటులో ఉన్నట్లయితే ఇంటి పన్ను కట్టేయండి ఒకవేళ అందుబాటులో లేనివారు ఏమైనా ఉంటే మాకు ఫోన్ చేసేనా మీ ఇంటి పన్ను ఎంత ఉందో తెలియచేసి కలెక్ట్ చేసుకుంటారని అన్నారు. గ్రామ ప్రజలారా దయచేసి మన ఇంటికి సంబంధించినటువంటివిగానీ ,షాపుకు సంబంధించిన టువంటివి ఇంకా ఇతరత్రా గ్రామపంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉన్నప్పటికీ వాటిని సకాలంలో చెల్లించి టాక్స్ వసూలు మరియు అభివృద్ధిలో మండల స్థాయిలో మన గ్రామపంచాయతీని ప్రథమ స్థానంలో ఉంచాలని అందరి సహకారంతోనే అది సాధ్యమవుతుందని అన్నారు.

## ఘనంగా స్వయం పరిపాల దినోత్సవం

### విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**మంగపేట ఫిబ్రవరి 07(జనంసాక్షి):** స్వయం పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని బాలికల ఆశ్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యాబోధనలు చేశారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ హోదాలో వైష్ణవి, డిప్యూటీ డైరెక్టర్ గా అలేఖ్య, ఐటీడీఏ ప్రధానోపాధ్యాయురాలుగా పద్మ, డిప్యూటీ వార్డెన్ గా వర్ణిక లు వారి వారి పాత్రలను పోషించారు. అలాగే తెలుగు బోధకురాలిగా శ్రావణి, ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా వైష్ణవి, హిందీ ఉపాధ్యాయురాలుగా జాహ్నవి, గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలుగా రుచిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా కీర్తన, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలుగా అఖిల, శ్రావణి లు విద్యాబోధనలను చేశారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణయతలుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, గొప్ప సమ్మ రావు, గుండం పురుషోత్తం లు వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### సింగరేణి కార్మిక సంఘాలా ఐక్యవేదిక పిలుపు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 7, (జనంసాక్షి):** ఈనెల 12న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఖైరిగూడ ఓపెన్ కాస్ట్ గేట్ మీటింగ్ లో వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు అనుకూలంగా, కాంట్రాక్టీకరణకుదారులు తెరుస్తూ, కార్మికులకు ఉద్యోగ భద్రత, వేతన భద్రత లేకుండా చేయడానికే ఈనాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడానికి పూనుకున్నదని అన్నారు. ప్రైవేటీకరణకు అడ్డంకిగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలు మార్చడమే తమ ధ్యేయంగా పెట్టుకున్నార న్నారు. ఇప్పటికే దేశంలోని నవరత్నా, మినీ రత్న, మహారత్న కంపెనీలను ఆదాని, అంబానీ, జిందాల్ లాంటి కంపెనీలకు కట్టుబెట్టిన కేంద్ర ప్రభుత్వం. బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరించడం. ముఖ్యంగా సింగరేణి సంస్థను కూడా నిర్వీర్యం చేయడానికి సింగరేణి ఎక్స్ప్లోరేషన్ చేసిన బొగ్గు నిల్వలను కార్పొరేట్ల కట్టబెట్టడానికి కుట్రలు పన్నుతున్నదని అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో గని కార్మిక వర్గం అంతా పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పతెం రాజబాబు, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరామ్ సింగ్, జీ దుర్గయ్య, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎండి చాంద్ పాషా, బండారి తిరుపతి, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాలా మహేందర్, నాయకులు ఎన్నాం శంకర్, పాల్గొన్నారు.

## నాగుర్ల వెంకటేశ్వర్లును సన్మానించిన

### తెలంగాణ ఉద్యమకారులు



**ఆత్మకూర్, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఇటీవలే ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ వెల్ఫేర్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆత్మకూరు మండలం చెందిన తెలంగాణ ఉద్యమకారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చము శాలువ తో సన్మా ని ంచి అతనికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఈర్సండ్ల సదానందం తో పాటు ఆత్మకూర్ మండల అధ్యక్షులు ఎండి బాబు మియా(చిరు) ,ప్రధాన కార్య దర్శి దువ్వదుంక రాజన్న ,ఉపాధ్యక్షులు అంకతి రవి, లక్కర్సు లింగ మూర్తి, వంగేటి ప్రభాకర్ (దిశ రిపోర్టర్ ఆత్మకూరు) తెలంగాణ ఉద్యమ కారులు ఆయనను ఘనంగా సన్మానించారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 07(జనంసాక్షి):** ఎన్నికలు సమీపిస్తున్న వేళ క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుంది. ప్రచారానికి మరో రెండు రోజులు మాత్రమే ఉండగా 3, 17, 18, 7, 9, వార్డులలో అభ్యర్థులు మంతెన మల్లమ్మ, చంద్రగిరి లావణ్య - శ్రీనివాస్, పల్లె శ్రీదేవి - రాజు, పొలం సత్యనారాయణ, బీమ మల్లేష్ ఆయా వార్డులలో ప్రచారం హోరెత్తించారు. పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీపై అసత్యపు ప్రచారాలు చేస్తున్న కమ్యూనిస్ట్ నాయకుడు సీతారామయ్య కార్మికుల కోసమే పోరాటాలు చేస్తే, ఆయనకు కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. కార్మిక హక్కులను కాపాడి ఉద్యోగ భద్రత కల్పించింది తమ యూనియన్ ఐఎన్టియుసి అని గుర్తు చేశారు. చెన్నూరు నియోజకవర్గంలో కాకా వెంకటస్వామి కుటుంబం నుండి ఇప్పటి ఎమ్మెల్యే మంత్రి వివేక్ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని, క్యాతనపల్లిలో ఆర్వోబి తీసుకు వచ్చింది వివేక్ అని మరోసారి గుర్తుచేశారు. కోట్ల రూపాయల నిధులతో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. 22 వార్డులలో పోటీ చేస్తున్న తమ పార్టీ అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదం చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్న బడాబాబులు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 7, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలం రేచిని బారపల్లి గ్రామంలో బడాబాబులు వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపిస్తూ గ్రామస్తులు తాండూర్ తహసీల్దార్, జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఒక పెద్ద ఆసామి బారపల్లి దగ్గరలో 40 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడని, అతని భూమిలో వ్యవసాయ బోర్లను వేసినప్పటికి వ్యవసాయానికి సరిపడ నీరు అందక పోవడంతో బారపల్లి గ్రామానికి 200 మీటర్ల దూరంలో ఒక గుంట భూమి కొనుగోలు చేసి అందులో అధిక సంఖ్యలో బోర్లు వేసి అక్కడి నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న అతని వ్యవసాయ క్షేత్రానికి నీరు తరలించే ప్రయత్నం చేయగా గ్రామస్తులం అడ్డుకున్నామని వారు పిర్యాదులో తెలిపారు. ఇలా తమ గ్రామానికి దగ్గరలో బోరు వేసి నీటిని తరలిస్తే రానున్న రోజుల్లో తమకు నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని, వాల్టా చట్టానికి వ్యతిరేకంగా బోరు బావులు వేస్తున్న బడాబాబులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న దుబాసి లావణ్య కృష్ణ ప్రసాద్



**పరకాల, (జనంసాక్షి):** పరకాల మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా 17వ వార్డు నుండి పోటీచేస్తున్న దుబాసి లావణ్య కృష్ణ ప్రసాద్ శనివారం రోజున వార్డులో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల్లో కలుస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. గత పది సంవత్సరాలుగా అవినీతి పార్టీలకు అవకాశం ఇవ్వడం వలన 17వ వార్డు నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ఈ ఎన్నికల్లోత తనను ఆశీర్వదిం చి అవకాశం కల్పించినట్లయితే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వార్డులో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తానని, సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేస్తానని తెలిపారు. మీ ఇంటి ఆడ బిడ్డగా వస్తున్నానని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తమ గెలుపు పై వారు విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మనోజ్ జన్మదిన వేడుకలు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 7(జనంసాక్షి):** బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మంచోజు మనోజ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న, ఎన్నికల మండల కన్వీనర్ జక్క అశోక్ లు మనోజ్ కుమార్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కుండె మల్లయ్య, కుసుమ నరేందర్, కందకట్ల సాంబయ్య, కందికొండ విజయ్ కుమార్, సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్, నర్మెట్ట సాంబయ్య, కర్రె శ్రీనివాస్, వేముల రాఘవేంద్ర, నల్ల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంతో రైతులకు భరోసా :ఎంపీడీవో రాజు

### రామాంజపురంలో మామిడి మొక్కల పరిశీలన



**ములుగు/వెంకటాపూర్ (జనంసాక్షి):** మొక్కలు పెంచుకునే రైతులకు మూడు సంవత్సరాల పాటు సంరక్షించుకునేందుకు కావలసిన భరోసాను ఉపాధి హామీ పథకం అందిస్తుందని ఎంపీడీవో మాలోత్ రాజు అన్నారు.మండలంలోని రామానుజాపూర్ గ్రామంలో రైతు బైరెడ్డి భగవాన్ రెడ్డి హార్టికల్చర్ ద్వారా తీసుకున్న మొక్కలను పెంచుతుండగా శనివారం ఎంపీడీవో రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సొంత పొలాల్లో మామిడి,జామ,నిమ్మ,సపోట వంటి పండ్ల తోటలను నాటుకోవడానికి వాటిని 2-3 ఏళ్ల పాటు సంరక్షించుకోవడానికి ఉపాధి హామీ పథకం ద్వారా వేతనం అందిస్తుందన్నారు. ఆసక్తిగల రైతులు మొక్కలను ఉపాధిహామీ పథకం నుండి ఎస్టిమేషన్ వేసుకొని సాంక్షన్ చేసుకొని పెంచుకోవాలన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా అందుతున్న పథకాలను రైతులు, కూలీలు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.మామిడి మొక్కలు పెంచుతున్న రైతును అభినందించారు. కార్యక్రమంలో ఏపీవో మాలోత్ రాజు, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మునిగాల రాజు గౌడ్ కి మాతృవియోగం

### పరామర్శించిన వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు



**ములుగు/వెంకటాపూర్,(జనంసాక్షి):** వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ మునిగాల రాజు గౌడ్ తల్లి మల్లమ్మ అనారోగ్యం తో శుక్రవారం రాత్రి మృతి చెందారు.కాగా,ఈ విషయం తెలుసుకున్న వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు శనివారం ఉదయం వెంకటాపూర్ గ్రామానికి చేరుకొని మల్లమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తాసిల్దార్ గిరిబాబు జర్నలిస్ట్ రాజు వద్దకు చేరుకొని ఆయన ను పరామర్శించారు.ఈ సందర్భంగా రాజు తో మాట్లాడి మల్లమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.తాసిల్దార్ వెంట ఆర్ఐలు సుధాకర్,రమేష్, ఉన్నారు.

# సోమన్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ఎమ్మెల్యే యశ్వనిరెడ్డి



**పాలకుర్తి, ఫిబ్రవరి 07(జనంసాక్షి):** శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఈ నెల 14 నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీ నర్సింహస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహించేందుకు అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయగా, యశస్వినిరెడ్డి హాజరై మాట్లాడారు. జాతరలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విద్యుత్ సమస్యను అదిగమిం చాలని అధికారులకు సూచించారు. గుట్ట పరిసర ప్రాంతంలో ఆదనంగా 100 కేవి విద్యుత్ ట్రాన్స్ షార్మర్ ఏర్పాటు చేయాలని సూచించారు. లోవోల్టేజీ సమస్యను నివారించాలని, 15న జరిగే స్వామి వారల కళ్యాణ మహోత్సవానికి నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా అదికారులు అదిశలో చొరవ చూపాలని అన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు జాతరలోని ఆలయ ఆవరణలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయాలని, ఉద్యోగులు అందుబాటులో ఉండాలని సూచించారు. జారతకు వచ్చే ఎడ్లబండ్లకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా పశువైద్యాధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆర్అండ్ బీ అధికారులు రోడ్డు వెంట ఉన్న పనికిరాని చెట్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతే కాకుండా స్టేషన్ఘన్పూర్ రూట్లోని బొమ్మిశెట్టి కాలనీ సమీపంలోని మూలమలుపు వద్ద గుంతలు పడిన రోడ్డును మరమ్మత్తు చేయాలని అధికారులకు సూచించారు. దేవాలయానికి గతంలో కొబ్బరికాయల టెండర్ దారుల నుంచి బకాయిలు వసూల్ చేసే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ సమీపంలో ఫైర్ ఇంజన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య మాట్లాడుతూ జాతర నిర్వహణకు 200 మంది పోలీస్ సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. జాతరలో పారిశుధ్యం నిర్వహణకు పాలకుర్తి. కొడకండ్ల, దేవరుప్పుల మండలాల నుంచి సిబ్బందిని నియమిస్తామని డీఎల్పీవో వెంకట్రెడ్డి తెలిపారు. మూడు చోట్ల వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ లైటింగ్, గుట్టపైకి క్యూలైన్ కోసం బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశం లో ఆర్డీవో డీ.ఎస్ వెంకన్న, తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో వేదవతి, ఏడీఈ శ్రీధర్రావు, ఏఈ అవిరినేని రణధీర్, ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, వరంగల్ వన్ డీపో మేనేజర్ అర్పిత, సీఐ జానకిరాంరెడ్డి, ఎస్సై పవన్ కుమార్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ అశోక్ కుమార్. అర్అండ్ డీఈ కరణ్ కుమార్, ఫైర్ అధికారి శ్రీరాములు పాల్గొన్నారు.

# గ్రామీణ న్యాయ సంరక్షణ మద్దతు కేంద్రం ప్రారంభం

### వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మల గీతాంబ



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 7(జనంసాక్షి):** మండలంలోని అమీనాబాద్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామీణ న్యాయ సంరక్షణ మద్దతు కేంద్రమును వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మల గీతాంబ ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.సమాజంలోని పేదలు, వెనుకబడిన వర్గాలకు అందుబాటులో ఉండే చట్టపరమైన సహాయాన్ని అందించడానికి న్యాయం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలన్న రాజ్యాంగ ఆశయాన్ని గ్రామస్థాయికి తీసుకురావడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన న్యాయం కల్పించాలనే లక్ష్యంతో ఈ క్లినిక్ రూపొందించబడింది అని పేర్కొన్నారు. చాలా సార్లు పేదలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, కార్మికులు, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు న్యాయ వ్యవస్థకు దూరంగా ఉండిపోతున్నారన్నారు. ఈ పరిస్థితిని మార్చడానికే జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దేశవ్యాప్తంగా అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలతో న్యాయ వ్యవస్థ నేరుగా మాట్లాడటం, కోర్టులు ప్రజల వద్దకు రావడమే ఈ కార్యక్రమం యొక్క సారాంశం అని తెలిపారు. న్యాయంపై ఉన్న భయం, అపోహలు తొలగించి ప్రజలకు వారి హక్కులు, బాధ్యతలను తెలియజేయడమే న్యాయ సేవాధికార సంస్థల యొక్క లక్ష్యం అని అన్నారు.ఈ గ్రామ న్యాయ సంరక్షణ మద్దతు కేంద్రం ద్వారా ఉచిత న్యాయ సహాయం గురించి కుటుంబ, భూ, కార్మిక, గృహ హింస, మహిళలు, పిల్లల హక్కులపై మార్గదర్శకత్వం, లోక్ అదాలత్‌లు, మధ్యవర్తిత్వం వంటి సులభ పరిష్కార మార్గాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన గ్రామస్థాయిలోనే అందించబడతాయని వివరించారు. ఈ కేంద్రం ద్వారా చిన్న సమస్యలు పెద్ద వివాదాలుగా మారకుండా ముందే పరిష్కారం పొందే అవకాశం లభిస్తుం దన్నారు. కావున ప్రజలు, ఈ కేంద్రాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని తమ సమస్యలను భయపడకుండా తెలియజేయాలని సూచించారు. లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను నిర్వహించే పారా లీగల్ వాలంటీర్ హరీష్ ప్రతీ శనివారం ప్రజలకు న్యాయ సేవలను అందిస్తారని, న్యాయ సలహా మరియు నోటీసులు, ప్రత్యుత్తరాలు, దరఖాస్తులు, పిటిషన్‌లను రూపొందించడంలో సహాయం చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, పారా లీగల్ వాలంటీర్ డి.కరుణాకర్, బి.స్వప్న, కె.హరీష్, బి.రాములు, చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, గిర్దావర్ మహమ్మద్ రషీద్, గ్రామ సర్పంచ్ ధార రంజిత్, ఉప సర్పంచ్ బండి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాత రమాబాయి 128వ జయంతి ఉత్సవాలు



**తొర్రూరు /నెల్లికుదురు , (జనంసాక్షి):** నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి 128వ జయంతి ఉత్సవాలు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆరిగకూటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాత రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాత రమాబాయి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితంలో ప్రేరణగా నిలిచి ఆయన ఆశయాలకు బలమైన మద్దతుగా నిలిచారని తెలిపారు. మహిళా విద్య, సామాజిక చైతన్యానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ;మాత రమాబాయి త్యాగాలు, సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని;ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పెద్దూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాత రమాబాయి జయంతి ఉత్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, మహిళా సాధికారతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బి.శ్రీనివాస్, ఎమ్. ప్రకాష్ బాబు, శ్రీనివాస్, మహేందర్, సుభాష్ అధ్యాపకేతర బృందం ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో బిజెపి ఆధ్వర్యంలో విజయ శంఖరావ ర్యాలీ



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 7 జనంసాక్షి** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ పేర్కొన్నారు.మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీనారాయణ మందిర్ ,ముఖరామ్ చౌరస్తా ,అర్చన టెక్ చౌరస్తా ,వెంకటేశ్వర టాకీస్ రోడ్ మీదుగా సాగిన ర్యాలీలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పాడ్నవిస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఐబి చౌరస్తాలో ఆయన ప్రసంగించారు. ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ పేద ప్రజల సంక్షేమం కోసం విద్యా ,ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారని అందులో భాగంగానే ఆయుష్మాన్ భవ .స్మార్ట్ సిటీల పేరుతో భారత దేశంలోని అన్ని ప్రధాన నగరాల మధ్య రోడ్లు పట్టణ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు కేటాయించారని తెలిపారు.అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీకి ఓట్లు వేసి ప్రజలు గెలిపించాలని ఆయన కోరారు .దేశం అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు .తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు బంధం అందరికీ తెలుసా అని ఆ రెండు పార్టీలను తెలంగాణ ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని పేర్కొన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆయన పేర్కొన్నారు తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా ఆలోచించి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో బిజెపి జెండా ఎగిరే విధంగా ప్రజలందరూ సహకరించాలని కోరారు .ఈ రోడ్ షో లో మహారాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ఇంచార్జ్ ప్రేమేందర్ రెడ్డి ,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ రావు,జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మున్నూరు కాపు తాలూకా సంఘం ఏకగ్రీవ ఎన్నికలు



## వరుసగా రెండోసారి అధ్యక్షుడిగా రోళ్ళ రమేష్

**బాసర, ఫిబ్రవరి 07(జనం సాక్షి)** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం ఎన్నికలు శనివారం బాసరలో మున్నూరు కాపు సంఘ భవన స్థలంలో నిర్వహించారు. వరుసగా రెండోసారి అధ్యక్షుడిగా రోళ్ల రమేష్ ఏకగ్రీవ ఎంపిక కావడం విశేషం. ఈ ఎన్నికలకు తాలూకా పరిధిలోని ప్రతి గ్రామం నుండి మున్నూరు కాపు ప్రజలు భారీగా తరలి వచ్చారు. సుమారు 1000 మంది మున్నూరు కాపు సోదరుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనుభవిజ్ఞులైన అధ్యక్షులుగా రోడ్ల రమేష్ కు ఆయన నాయకత్వం పై విశ్వాసం వ్యక్తం చేస్తూ సభ్యులు మళ్లీ బాధ్యతలు అప్పగించారు.ఉపాధ్యక్షులుగా కోర్వ గంగశ్యామ్ (బాసర),ప్రధాన కార్యదర్శిగా గాలి రవికుమార్ (భైంసా),కోశాధికారిగా సిద్ధంవార్ వివేకానంద (కుబీర్),సహ కార్యదర్శిగా రమేష్ (తనూర్),ముఖ్య సలహాదారుగా పిప్పర కృష్ణ (భైంసా)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల ప్రక్రియ యువ న్యాయవాది అష్టాప్ నరేష్ గారు మరియు రిటైర్డ్ ఎంఈఓ కాందోళ్ల శంకర్ గారి ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు రోళ్ల రమేష్ మాట్లాడుతూ మున్నూరు కాపు సమాజ అభివృద్ధి, ఐక్యత, యువతకు ప్రోత్సాహం, విద్య మరియు ఉపాధి అవకాశాల పెంపుపై కట్టుబడి పని చేస్తామని తెలిపారు.కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. నూతన కార్యవర్గానికి హాజరైన సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామీణ అభివృద్ధే ప్రధాన లక్ష్యం - ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



## రూ.2 కోట్ల 80 లక్షలతో భూమి పూజ

**ముధోల్, ఫిబ్రవరి 07 (జనం సాక్షి)** గ్రామీణ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్మని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మహిళా సమాఖ్య సంఘ భవనాలు, అంగన్వాడి భవనాలు మరియు గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు సంబంధించి మొత్తం రూ. 2 కోట్ల 80 లక్షల నిధులతో శనివారం ఆయన భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులు అబ్దుల్లాపూర్ గ్రామంలో వి వో భవన నిర్మాణం,వట్టోలి గ్రామంలో వి వో భవన నిర్మాణం,ధర్మోర గ్రామంలో రెండు అంగన్వాడి భవనాలు, వివో భవన నిర్మాణం,పంచగుడి గ్రామంలో వి వో భవన నిర్మాణం,మోడం గ్రామంలో వి వో భవన నిర్మాణం,లోకేశ్వరం మండల కేంద్రంలో వి వో భవన నిర్మాణం,గడ్ చందా గ్రామంలో వి వో భవన నిర్మాణం,బాగపూర్ గ్రామంలో వి వో భవన నిర్మాణం,రాజుర గ్రామంలో వి వో భవన నిర్మాణం,మన్మధ్ గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ, వి వో భవన నిర్మాణం,పొట్పెల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు, బిలోలి గ్రామంలో వి వో భవన నిర్మాణం,సత్గావ్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి

## మున్సిపల్ ఎన్నికలలో గెలుపు మాదే

## ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



**ఖానాపూర్ ఫిబ్రవరి 07 (జనం సాక్షి)**రానున్న మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు అభివృద్ధిని చూసి ఆదరించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి పనులు జరగాలంటే అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. పట్టణ ప్రజల త్రాగునీటి సమస్య తీర్చేందుకు అమృత్ పథకంలో భాగంగా 22 కోట్ల నిధులను కేటాయించామని, మునిసిపల్ అభివృద్ధి కోసం 12 వార్డులకు గాను 15 కోట్ల రూపాయలు నిధులను వెచ్చించి మరో నాలుగున్నర కోట్ల నిధులను మురికి కాలువల పునరుద్ధరణ, నిర్మాణం పనుల కోసం వెచ్చించినట్లు ఆయన స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యనీ కారణంగా మున్సిపాలిటీ పరిధిలోని రోడ్డు వెడల్పు పనులను ఆరంభించి నిలిపివేశారని వాటిని సైతం పూర్తి చేసేందుకు మనలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీచైర్మన్ తాహర్బిన్, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్, రాజురా సత్యం, జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు యూసుఫ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు దొనికేని దయానంద్, తదితరులు ఉన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ,ఫిబ్రవరి 7, జనంసాక్షి**అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్ వెబ్ సైట్ ప్రారంభించడం జరిగిందని, 2026-28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా యాజమాన్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని, అట్టి జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి ష్ట్రబిబిజూబ: వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.

# ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండండి

## ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్



**శ్రీరాంపూర్(జనంసాక్షి):**జాతీయ సంఘాలు ఫిబ్రవరి 12 న తలపెట్టిన ఒక్కరోజు సమ్మెకు సింగరేణి కార్మికులు దూరంగా ఉండి లక్ష్య సాధనలో సహకరించాలని శ్రీరాం పూర్ ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు.తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి అని,40 వేల మందికి పర్మినెంట్,30 వేల మందికి కాంట్రాక్ట్ పద్ధతిలో ప్రత్యక్షంగా వేలది మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తోందని తెలిపారు.బొగ్గు ఉత్పత్తి సంస్థగా కేవలం ఉత్పత్తి,రవాణాకే పరిమితం కాకుండా కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఏకైక సంస్థ సింగరేణి.జాతీయ సంఘాల సమ్మె డిమాండ్లలో అధికశాతం సింగరేణి సంస్థకు ఏమాత్రం సంబంధం లేనివిమాత్రమే కాదు అవి సింగరేణి సంస్థ నెరవేర్చదగినవి కూడా కావని,సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సింగరేణి యాజమాన్యం ఎళ్లవేళలా సిద్ధమే అని అన్నారు.బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకై ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రెండు నెలలు చాలా కీలకమని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రతీ రోజు ఉద్యోగులందరూ కలిసికట్టుగా శ్రమించి ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషిచేయాలని.ఫిబ్రవరి 12 వ తేదీన తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి,ఉత్పత్తి లక్ష్యసాధన,సంస్థ మనుగడే ఏకైక లక్ష్యంగా అందరూ తప్పక విధులకు హాజరుకావాలని శ్రీరాంపూర్ ఏరియా ఉద్యోగులందరిని పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ఈ నెల 9 నుండి ఆన్లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి**



**ములుగు బ్యూరో, (జనంసాక్షి):** సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఒరిజి నల్) జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు. యాజ మాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసం బంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని,అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ శ్రమదానంలో పాల్గొనాలి

**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్**



**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 7(జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ శ్రమదానంలో చురుకుగా పాల్గొని తమ చుట్టుపక్కల ఉన్న పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత వహించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు.శనివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ యువతీ--యువకులతో కలిసి పబ్లిక్ గార్డెన్ పరిసరాలలో శ్రమదానంలో పాల్గొని, పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ, వరంగల్‌ను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు వ్వాలని పిలుపునిచ్చారు. శుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ కోఆర్డినేటర్ అన్వేష్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, జీడబ్ల్యూఎంసీ అధికారులు, ఇతర శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో యువతీ--యువకులు పాల్గొన్నారు.

## కోయగూడ గ్రామ పంచాయతీలో క్రికెట్ ఫైనల్ విజేతలకు, బహుమతి అందచేసిన సర్పంచ్ పోరిక సరిత-శ్రీను



**ఏటూరు నాగారం (జనంసాక్షి):** కోయగూడ గ్రామ పంచాయతీ లోని పప్పాపూర్ గ్రామం లో నిర్వహించిన కోయగూడ, రామన్నగూడెం గ్రామ పంచాయతీల 7 టీమ్‌లలో ఫోర్ వి, క్రికెట్ టోర్నమెంట్ లో గబ్బర్ 11 (రాంనగర్ ) టీమ్ ఫైనల్ విజేతలకు సర్పంచ్ పోరిక సరిత–శ్రీను 5116 రూ పాయలు, కప్పు ను అందచేశారు. రన్నరప్ జట్టు రాజాబాబు, యువ సేన (రామన్నగూడెం) టీమ్ కు 2516 రూపాయలు, కప్పు ను ఉప సర్పం చ్ గార గాంధీ అందచేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ మేనేజ్మెంట్ సభ్యులు గార గణేష్, మెట్టు చందు, నారా రాంబీ, బత్తుల శేషి కుమార్, ఓజ్జల శివ, మెట్టు లక్ష్మయ్య, జానపట్ల రాజు, రామన్నగూడెం మాజీ సర్పంచ్ దొడ్డ కృష్ణ, క్రికెట్ క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి
- కార్మికుల హక్కులను హరించే నాలుగు లెబర్ కోడ్ లను రద్దు చేయాలి
- తెలంగాణ ప్రగతిశీల బీడి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వి.గోదావరి




**ముధోల్, ఫిబ్రవరి 07(జనంసాక్షి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, కార్మికుల హక్కులను హరించివేసే నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, తెలంగాణ ప్రగతిశీల బీడి యూనియన్ (టియుసిఐ) జిల్లా నాయకులు వి.గోదావరి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ముధోల్ లోని చార్ బాయ్, శివాజీ బీడీ కంపెనీల్లో కార్మికులతో కలిసి సమ్మెకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మూడు లక్షల కోట్ల రూపాయలు అవసరము కాగా, కేవలం 95 వేల కోట్ల రూపాయలని బడ్జెట్లో కేటాయించడం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలనే కుట్రలో భాగమని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు పని దినాలను పెంచుతామని చెప్పిన ప్రభుత్వం, బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం గ్రామీణ వ్యవసాయ కార్మికులను మోసం చేయడమేనని ఆరోపించారు. పథకం పేరు మారుస్తున్నామని చెప్పి కార్మికుల పొట్ట కొట్టడం హేయమైన చర్యగా ఆమె అభివర్ణించారు. ప్రస్తుతం బడ్జెట్లో కేటాయించిన నిధులు ప్రస్తుత చెల్లింపులకే సరిపోతాయని, మరి 120 పని దినాలకు డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.అదేవిధంగా నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చి కార్మికులపై పని భారా న్ని మోపడాన్ని ఆమె తప్పు బట్టారు. కార్మికుల అదనపు శ్రమను దోచుకొని బడా పారిశ్రామి కవేత్తలకు దోచిపెట్టే కుట్రలో భాగమేనని ఆరోపిం చారు. అదేవిధంగా ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పాలనను మెడలు వంచేందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆమె అన్ని రంగాల కార్మికులకు, ప్రజలకు పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేందర్ ,కార్మికులు పాల్గొన్నారు.

### నర్సంపేట మున్సిపాలిటీ 10వ వార్డులో

## ఘనంగా బీఆర్ఎస్ డోర్ టు డోర్ ప్రచారం

**నర్సంపేట ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** ఎనర్సంపేట మున్సిపాలిటీ 10వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీ నాగిశెట్టి పద్మా ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎక్స్ జెపిటిసి చైర్మన్ శ్రీ ఆకుల శ్రీనివాస్ , వరంగల్ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని ప్రచారానికి విశేష బలాన్ని చేకూర్చారు. ఈ ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ప్రతి గల్లీ, ప్రతి వీధిలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాల్గొంటూ, చేసిన అభివృద్ధి సేవలు చూసి మాకు ఓటు వేయా లని . గత పదేళ్లుగా వార్డులో జరిగిన అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనమని ప్రజలు స్పష్టం చేశారు. తాము కౌన్సిలర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. 45–50 సంవత్సరాల క్రితం నిర్మితమైన కాలనీలకు కూడా తొలిసారి సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేశామని గత పాలకులు ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చేసిన ప్రాంతాలకు తమ హయాంలో అభివృద్ధి తీసుకొచ్చామని చెప్పారు. తాను ఒక సాధారణ, ఆర్థికంగా బలహీన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా ప్రజల కష్టాలు బాగా తెలుసని, అందుకే ప్రతి ఇంటికి, ప్రతి లైన్కు రోడ్డు రావాలనే లక్ష్యంతో పనిచేశానని పేర్కొన్నారు. పోచమ్మవీధి పరిధిలోని ప్రతి కాలనీకి రోడ్లు, డ్రైనేజీలు, లైట్లు అందించగలిగి గామని గుర్తుచేశారు.అదేవిధంగా, పోచమ్మ ఆలయం ఎదురుగా మినీ ఫంక్షన్ హాల్ / కమ్యూనిటీ హాల్ కోసం ప్రత్యేక నిధులు తెచ్చిన విషయాన్ని ఐబీ డిపార్ట్‌మెంట్ పరిధిలో ఉన్న కాలువ కట్టపై రోడ్డు వేయించేందుకు ఎమ్మెల్యే స్థాయి వరకు పోరాడి అనుమతులు సాధించిన విషయాన్ని కూడా వివరించారు. గత పదేళ్ల పాలనలో ఒక్క రూపాయి అవినీతి ముద్ర లేకుండా సేవ చేశాను. ఎన్నో ఇళ్లు కొత్తగా నిర్మించబడ్డాయి, కానీ ఎవరికీ అన్యాయం జరగలేదు. ఇది ప్రజల ఆశీస్సుల వల్లే సాధ్యమైంది" అన్నారు.



## విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**బెల్లంపల్లి, , (జనంసాక్షి):** సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని షెడ్యూల్ కులాల సమీకృత బాలికల వసతి గృహంలో అస్వస్థతకు గురై మండల కేంద్రంలోని ప్రభుత్వ కెమికల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించారు. అనంతరం వసతి గృహ భవనాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉపసం చాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి సందర్శించి వసతి గృహ వార్డులు, వంటశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. శుక్రవారం రాత్రి భోజనం అనంతరం 16 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురి కావడం తో తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించడం జరిగిందని, వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థినులు పూర్తిగా కోలుకు న్నారని, శనివారం సాయంత్రం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేస్తారని తెలిపారు. ఈ చర్య పై వసతి గృహ సంక్షేమ అధికారి సుజాత కు



షోకాజ్ నోటీస్ జారీ చేయడం జరిగిందని, వివరణ అనంతరం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఓటర్ చైతన్య కరపత్రాలు ఆవిష్కరించిన ఏసిపి

**నర్సంపేట ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** నర్సంపేట. పట్టణంలో వినియోగదారుల సమాచార కేంద్రం కమిటీ , స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో మునిసిపాలిటీకి సంబంధించిన ఎన్నికల ఓటరు చైతన్య కరపత్రాన్ని ఏసిపి పున్నం రవీందర్ రెడ్డి మరియు మున్సిపాలిటీ కమిషనర్ కె భాస్కర్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగిందని సమాచార శాఖ అధ్యక్షుడు గిరి గాని సుదర్శన్ గౌడ్ శనివారం తెలిపారు అనంతరం ఏసిపి రవీందర్ రెడ్డి కమిషనర్ కె భాస్కర్ లు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలుతుచ తప్పక పాటించాలని, ముఖ్యంగా మైకులు అన్ని పార్టీలు గృహ నివాసాలలో పగలు 55 డెసిబుల్స్ ,రాత్రి 45 డెసిబుల్స్ , ఆసుపత్రులు స్కూల్ల ఏరియాలో 50 పగలు 40 రాత్రి డేసి బుల్స్ దాటితే జప్తు చేయడం లక్ష రూపాయల వరకు పెనాల్టీ వేయడం ఇంకా అభ్యర్థి అర్హత కోల్పోవడం అట్లే బహుమతులు ,డబ్బులు ,మద్యంపంచరాదని పర్మిషన్ లేకుండా ర్యాలీలు సమావేశాలు పెట్టరాదని ఉల్లంఘించినచో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆర్టికల్ 324 మరియు ఐపిసి సెక్షన్ 123, 171 మొదలైన సెక్షన్ల ద్వారా అర్హత కోల్పోవడం జర్మనాలు ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్షలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ




నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, ఏఎస్ఓ సేవా సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్, ఎస్సీ ఎస్టీ కన్వీనర్ బోయిన వెంకటస్వామి లు మాట్లాడుతూ 1992లో 73, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడ్డ మూడంచెల వ్యవస్థ , పంచాయితీ మున్సిపాలిటీ కార్పొరేషన్ల లలో గెలిచే కౌన్సిలర్లకు ఛైర్మెన్ కు బాధ్యతలు గుర్తు చేస్తూ ఆదాయాలు పన్నులు ఫీజులు జరిమానాలు అద్దెలు మొదలైన వాటితో పాటు కేంద్ర రాష్ట్ర 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు నిధులు మొదలైన ఆదాయాలను సద్వినియోగం చేయాలని ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు నెరవేరుస్తూ తినుబండారాల వ్యాపారాలైన హోటల్స్ బేకరీలు స్వీట్ హౌస్ లు శుభ్రత నాణ్యత ధరలు విషయంలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ నీటి సరఫరా ట్యాంకుల శుభ్రత డ్రైనేజీల శుభ్రత కుక్కలు పందులు కోతుల బెడద తీర్చుతూ ఉండాలని ,సాధారణ సమావేశం ప్రత్యేక ఇతర సమావేశాలలో ప్రజల అవసరాలను ప్రజల గొంతుకై వినిపించి ఎప్పటికప్పుడు అధికారులచే తీర్చాలని అట్లే ప్రభుత్వ గ్రామ కంఠ గ్రీన్ ల్యాండ్స్ లేఅవుట్లు సక్రమంగా చేస్తూ మున్సిపాలిటీకి స్వాధీనం పరచాలని ప్రభుత్వ 1/70 యాక్ట్ ఏజెన్సీ భూముల అక్రమ లేఔట్ దారులపై చట్టపరమైన చర్యలు అధికారులచే తీసుకునేటట్లు చేయించాలని అట్లాంటి అభ్యర్థులనే కౌన్సిలర్లుగా తద్వారా చైర్మన్‌గా ఎన్నుకోవాలని కోరినారు. ఇంకా ఈ కార్యక్రమంలో మొగిలిచర్ల రాము రవికాంత్ ,సిబ్బంది అధికారులు పాల్గొన్నారు. ఎన్నికలలో జరిగే అవకతవకలు అక్రమాలు మోసాలపై ఫిర్యాదులకు సెల్ నెంబర్లు 7680096877, 9966425375. యాప్ తెరిచి దాని ద్వారా ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలు తీసుకుంటారని అన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకై పకడ్బందీ ఏర్పాట్లు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 07 (జనంసాక్షి):** పగడ్బందీ ఏర్పాట్ల నడుమ మున్సిపల్ ఎన్నికలు విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ 11వ తేదీన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీలకు జరిగే ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో అధికారులతో సమావేశనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యలపై సంబందిత పోలీస్ అధికారుల వివరణనిచ్చారు. ఈ సమావేశం లో ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజున చేపట్టిన పోలీస్ బందోబస్తు వివరాలను కూడా పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను అక్రమ మద్యం మద్యం కట్టడి చేయడంతో పాటు, ఓటర్ల ను ప్రలోభాలకు గురి



చేసే విధంగా అందిం చే తాయిలాలపై పోలీస్ అధికారులు నిఘా పెట్టాల ని, ఎవరైనా, ఎక్కడైనా ఓటర్లను భయ భ్రాంతు లకు గురి చేసే విధంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వుండాలని. బ్యాలెట్ పత్రాల పంపిణీ, ఎన్నికల రోజున, చివరగా కౌంటింగ్ రోజున పెద్ద సంఖ్యలో బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, సంబంధిత ఉన్నతాధికారులు ఎన్నికల నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల ని. ఎన్నికల వేళ ప్రతి ఒక్కరు ఎన్నికల నిబం ధనలు పాటించే విధంగా పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, పోలీస్ సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సీపీ తెలిపారు. ఈ సమావేశం డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్రనాయక్, కవిత, ఏ.ఎస్పీలు శుభం, చేతన్, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా తో పాటు ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# ప్రసిద్ధిగాంచిన ఓరుగల్లు కోట శిల్పాలు అద్భుతం

**వరంగల్ ఎంజీఎం, (జనంసాక్షి):** ప్రసిద్ధిగాంచిన ఓరుగల్లు కోటలోని శిల్పాలు అద్భుతం అని స్వదేశీయులు ,విదేశీయులు వేరువేరుగా కోటను సందర్శించారు. వరంగల్ మున్సి పల్ కమిషనర్ తమ కుటుంబ సభ్యులతో సందర్శించారు. 13 దేశాలకు



చెందిన 28మంది విదేశీయులు కోటలో సందడి చేశారు. అదేవిధం గా నిట్ భారతీయ సాంకేతిక పారం పరిక విజ్ఞానం కోర్స్ వివిధ రాష్ట్రాలకు చెందిన 40 మంది విద్యార్థులు నిట్ ప్రొఫెసర్ హరికృష్ణ నేతృత్వంలో కోటను సందర్శించారు. అదేవిధం గా మై భారత్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్ బానోత్ దేవీలాల్ నేతృత్వంలో కేరళ ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా 37 మంది విద్యార్థులు కోటలో సందడే సందడి చేశారు. వారికి పర్యాటకశాఖ గైడ్ దేనబోయిన రవి యాదవ్ శిల్ప సౌందర్యాలను చూపించుకుంటూ వాటి చరిత్రను వివరించడమైనది. స్వయంభు ఆలయంలోని



శిల్పాలను చూసి విదేశీయులు స్వదేశీయులు మంత్రముగ్ధులయ్యారు. ఏకశిల కొండను, కుష్మహల్, రాతికోట, మట్టి కోట, కళా తోరణాలు వారికి ఎంతో వైభవంగా వివరించడమైనది. వారు తెచ్చుకున్న కెమెరాలలో శిల్పాలను బంధించికెళ్లారు. వారి వెంట టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్, సౌండ్ అండ్ లైట్ షో ఇన్చార్జ్ అజయ్, పురావస్తు శాఖ సిబ్బంది, పోలీస్ అధికారులు ఎస్సై నరేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

# పులి మణి అమ్మకు నివాళులు అర్పించిన పిఆర్ ముదిరాజ్ సేవా సమితి



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 (జనంసాక్షి):** ఇటీవల అనారోగ్యంతో రిటైర్డ్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి ప్రభాకర్ వారి సతీమణి పులి మణి ముదిరాజ్ స్వర్గస్తులయ్యారు. వీరి చిత్రపటానికి పిఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు పులి సదానందం ఆధ్వర్యంలో సంఘం నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పులి సదానందం మాట్లాడుతూ పులి ప్రభాకర్ ముదిరాజ్ ఉద్యోగ కాలంలో నిరుపేద బిడ్డలకు, తోటి ఉద్యోగుల సమస్యలపై ఎల్లప్పుడూ అండగా నిలబడి సహాయ సహకారాలు అందించారని గుర్తుచేశారు. నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు, జాతి ఐక్యతలో నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. భర్త అడుగుజాడల్లో మణి అమ్మ కొనసాగుతున్న ఉద్యోగ ఉపాధి, సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ, తాను కూడా నిరుపేదలకు అండగా నిలుస్తానని సదానందం తెలిపారు. మణి అమ్మ మరణం ముదిరాజ్ జాతికి, నిరుపేద బిడ్డలకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులి ప్రభాకర్ ముదిరాజ్, పిఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణ ముదిరాజ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్ ముదిరాజ్, హనుమకొండ జిల్లా బాధ్యులు వాసు శ్రీనివాస్ ముదిరాజ్, గువ్వ శ్రావణ్ ముదిరాజ్, దండు చిరంజీవి ముదిరాజ్, మణి అమ్మ కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

# బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి

**గూడూరు మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్.**



**గూడూరు, ఫిబ్రవరి 07 (జనంసాక్షి):** సీఎం సహాయనిది పేదలకు ఒక వరమని గూడూరు మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అన్నారు. శనివారం మానుకోట శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు గూడూరు గ్రామానికి చెందిన ఇండ్ల సులోచనకు 1,60,000వేల రూ,, లు. దొంతోజు సునీతకు 28,500రూపాయల సీఎం సహాయనిది చెక్కులను అందజేశారు. ఈసందర్బంగా బాధితులు మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ చంటి స్వామి, ఎండి రసూల్, కోర్టు భాగ్యలక్ష్మి,శివరాత్రి సంపత్ సూర శ్రీను,వార్డు సభ్యులు వాంకుడోత్ శ్రీనివాస్, ఇనుముల యాకంభ్రం, పత్తేమ్ వెంకన్న వాంకుడోత్ జ్యోతి, వాంకుడోత్ మౌనిక,గోనే శిరీష, నాయకులు చాంద్ పాషా,ఉట్ల రాజేష్,తంగేళ్లపల్లి సునీల్ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కేటీఆర్ నర్సంపేట రోడ్ షో

**నర్సంపేట, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆదివారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్ ప్రచారం నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు వరంగల్ రోడ్ నుండి పాకాల రోడ్ (జయలక్ష్మిసెంటర్)



వరకు రోడ్ షో నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలుఆదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :రానున్న వేసవి కాలంలో జిల్లాలోని అన్ని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని గ్రామాల్లో వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు సంబంధించి మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో కలెక్టర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గాయత్రి, ఈఈ రామాంజనేయులు, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్‌లతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరాకు సంబంధించి రూపొందించాల్సిన యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరంలో తాగునీటి



సమస్యలు ఎదురైన గ్రామాలు, వాటికి తీసుకున్న పునరుద్ధరణ చర్యలు, జిల్లాకు అవసరమైన నీటి సామర్థ్యం, నీటి వనరుల స్థితిగతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, తాగునీటి సరఫరాకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర నివేదికను మిషన్ భగీరథ ఈఈలు, జిల్లా పంచాయతీ అధికారి త్వరితగతిన అందజేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు ప్రతి ఇంటికి తాగునీరు అందుతున్నదా లేదా అన్నది క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయాలని ఎంపీడీవోలు, ఎంపీవోలను ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు.జిల్లాలోని గ్రామపంచాయతీలలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్డివో మేన శ్రీను, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మిషన్ భగీరథ డిఈలు, ఏఈలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ కౌన్సిలర్లని గెలిపించాలి

తెలుసుకుని వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తోందని చెప్పారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్నర్ మీటింగ్‌లలో కాంగ్రెస్ పార్టీ 16 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగ నేతలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుంచి యాప్ ద్వారానే ఎరువులు

- **ఫర్టిలైజర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి బుక్ చేసుకోవాలి**
- **ములుగు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్**



**ములుగు బ్యూరో, ఫిబ్రవరి 7 (జనం సాక్షి):** తేదీ 08 ఫిబ్రవరి 2026 నుండి యూరియా ఎరువుల బుకింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది.ములుగు జిల్లా పరిధిలోని రైతులందరూ తప్పనిసరిగా గూగుల్ ప్లే స్టోర్ నుండి సంబంధిత ఫర్టిలైజర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, యాప్ ద్వారా మాత్రమే యూరియా ఎరువులను బుక్ చేసుకోవలసి ఉంటుంది.

రైతులు యాప్‌లో యూరియాను కావాల్సిన తేదిలో,తమకు సమీప డీలర్ దుకాణాల బుక్ చేసుకోగలరు,పంట ప్రకారం,ఎన్ని ఎకరాలలో చేసారో దాన్ని బట్టి యూరియా ఎన్ని బస్తాలు యాప్ చూపించటం జరుగుతుందో దానిని బుక్ చేసుకొని ఎరువులను పొందవచ్చు.యాప్ డౌన్‌లోడ్ చేయడంలో గానీ,బుకింగ్ ప్రక్రియలో గానీ ఏవైనా సాంకేతిక సమస్యలు (నెట్ / యాప్ సంబంధిత సమస్యలు) ఎదురైనట్లయితే, సంబంధిత పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)లేదా మండల వ్యవసాయ అధికారి (ఎంఈఓ)ను సంప్రదించాలని కోరారు.జిల్లా లో ఉన్న అన్ని మండల వ్యవసాయ అధికారి ఫోన్ నెంబర్లు ములుగు-8977751161, వెంకటాపూర్-8977751162, మల్లంపల్లి-8712499938, ఏటూరు నాగారం-8977751142, గోవిందరావుపేట-8977751149, మంగపేట-8977751151, కన్నాయిగూడెం-8977751150, తాడ్వాయి-8977751152, వెంకటాపురము-8977751153, వాజేడు-8977751152 సంప్రదించాల్సిందిగా కోరుచున్నామన్నారు. కావున ములుగు జిల్లా రైతులందరూ యూరియా ఎరువుల బుకింగ్‌ను సమయానికి పూర్తిచేసుకోవలసిందిగా ములుగు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ తెలియజేశారు.

# ములుగు జిల్లాలో 2వ సిఎం కప్ డిస్ట్రిక్ట్ లెవెల్ క్రీడా పోటీలకు ఆహ్వానం

**జిల్లా యువ జన క్రిడల అధికారి రామ్ మోహన్**



**ములుగు, ఫిబ్రవరి07(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2వ సిఎం కప్ 2025--26 జిల్లా అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ లెవెల్ క్రీడా పోటీలు ములుగు జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నీ జిల్లా యువ జన క్రిడల అధికారి రామ్ మోహన్ తెలియ జేయడం జరిగింది.డిస్ట్రిక్ట్ లెవెల్ గేమ్స్ వివరాలు తేదీలు 09,10 ఫిబ్రవరి 2026 లో జరుగుతుందని, దీని స్థలము జాకరం సోషల్ వెల్ఫేర్ స్కూల్ గ్రౌండ్ ములుగు జిల్లా లో 09 ఫిబ్రవరి 2026 జరుగు క్రీడలు కబడ్డీ, వాలీబాల్, బాక్సింగ్, బాస్కెట్‌బాల్,జూడో,కిక్‌బాక్సింగ్,నెట్ బాల్, స్విమ్మింగ్, చెస్, యోగా, బేస్‌బాల్, రెజ్లింగ్, వుషు,బాల్ బ్యాడ్మింటన్,ఆర్చరీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 10 ఫిబ్రవరి 2026 జరుగు క్రీడలు ఖో-ఖో, హ్యాండ్‌బాల్,అథ్లెటిక్స్,క్యారమ్, సైక్లింగ్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, కరాటే, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్కేటింగ్, సాఫ్ట్ బాల్, జిమ్నాస్టిక్స్, తైక్వాండో, పారా గేమ్స్, రిక్రియేషనల్ గేమ్స్ 2వ సిఎం కప్ 2025--26 జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొనబోవు అన్ని క్రీడాకారులు/క్రీడాకారిణులు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు సిఎం కప్ రిజిస్ట్రేషన్ అక్‌నాలెడ్జ్‌మెంట్ పేపర్ వెంట తీసుకొని రావలసిందిగా తెలియజేశారు. పత్రాల పరిశీలన అనంతరమే క్రీడలలో పాల్గొనుటకు అనుమతి ఇవ్వబడును.దీని కోసం సంప్రదించవలసిన నెంబర్లు 9676534013, 9550483619, 7330326241 జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయం లో సమర్పించగలరు.

# పైపులైన్ లీకేజీ మరమ్మతులు చేసిన సర్పంచ్ హసీనాభాను అక్బర్ ఖాన్




**మహదేవపూర్ ఫిబ్రవరి 7 జనంసాక్షి** నిరంతరం గ్రామ ప్రజలకు సేవచేయడమే మా లక్ష్యమని మండలకేంద్రం మహదేవపూర్ పోలిస్ స్టేషన్ ముందున త్రాగునీటి పైపులైన్ లీకేజీ కావడంతో జేసిబితో మట్టిని తోలగించి పైపులైన్ లీకేజీని పూడ్చివేసి గ్రామ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న సర్పంచ్ హసీనా భానో అక్బర్ ఖాన్ అన్నారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కల్పన సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మాయి మిస్సింగ్

**గూడూరు,ఫిబ్రవరి07(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ఎర్రకుంట తండ గ్రామానికి చెందిన బోడ దీపిక (16) వారం రోజుల క్రితం మట్టేవాడ శివారు ఇంద్రనగర్ తండా గ్రామంలో ఉన్న తన మేనత్త ఇంటికి వెళ్లి అక్కడే ఉండేది. శనివారం ఉదయం బాలిక ఇంటిలో కనిపించకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు.బాలిక ఇంటి నుంచి వెళ్లేటప్పుడు ఆకుపచ్చ రంగు పంజాబీ డ్రెస్ ధరించి ఉంది. ఆమె ఎత్తు సుమారు 5.5 అడుగులు,ఎర్రగా రంగులో ఉంటుంది.ఈ బాలిక ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ లో తెలియచేయగలరని విజ్ఞప్తి.

## రెండవ ర్యాండమైజేషన్ సమీక్ష సమావేశం

- **అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,జనరల్ అబ్జర్వర్ ఈ.గంగాధర్**



**ములుగు, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జనరల్ అబ్జర్వర్ ఈ. గంగాధర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అనుసరిస్తూ ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టగా, అదనపు కలెక్టర్, జనరల్ అబ్జర్వర్‌లు దానిని నిశితంగా పరిశీలించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేస్తూ టి--పోల్ పోర్టల్ ద్వారా ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు 24 మంది,ఏపిఓలు 24,ఓపిఓలు 72 మందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు సంబంధించి 20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ వివరించారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్,ఈడీఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యేలు



**మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 (జనం సాక్షి):** మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని వివిధ వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరపున ఇంటింట ప్రచారం నిర్వహించి, కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ దాస్యం వినయ్ భాస్కర్ లు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని, అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ విషయంలో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారని కొనియాడారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ 26వ వార్డు ఎన్నికల ప్రచారంలో భాగంగా శంకర్ నాయక్ వినయ్ భాస్కర్ లు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్ ,మాజీ కౌన్సిలర్ స్వాతి శంకర్ లింగం, యువ నాయకుడు శ్రవణ్ , సీనియర్ నాయకుడు వీరేందర్ , యువకులు, పార్టీ కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.